
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 5
పార్వతీపురం మన్యం
జిల్లా వార్తలు
శనివారం 27 జనవరి 2024



గణ సంబరం


థింసా నృత్యం చేస్తున్న భామిని కేజీబీవీ విద్యార్థినులు


శాస్త్రీయ నృత్యం చేస్తున్న డీవీఎంఎం, కేపీఎం పాఠశాలల విద్యార్థినులు

- జిల్లాకేంద్రంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- మురిసిన మువ్వన్నెల జెండా
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు
- అందరి సహకారంతో 'మన్యం' అభివృద్ధికి కృషి
- కలెక్టర్ నిశాంత్‌కుమార్


జిల్లా ప్రగతిని వివరిస్తున్న కలెక్టర్

పార్వతీపురం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి)

జిల్లాలో గణతంత్ర సంబరాలు అంబరాన్నంటాయి. మువ్వన్నెల జెండా మురిసింది. ప్రతి మదిలో దేశభక్తి ఉప్పొంగింది. శు క్రవారం పార్వతీపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో ఏడాది రూ. 349 కోట్ల విలువైన ధాన్యాన్ని 40,420 మంది రైతులు నుంచి కొనుగోలు చేశామని, కొత్తగా 2,055 రేషన్‌కార్డులను మంజూరు చేశామని చెప్పారు. రైతు భరోసా , పీఎం కిసాన్ పథకం కింద 1,45,954 రైతు కుటుంబాలకు రూ.167 కోట్లు అందించినట్టు వెల్లడించారు. జిల్లాలో నాలుగు మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుల ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. గరుగుబిల్లి మండలం ఉద్దవోలు గ్రామానికి చెందిన విద్యార్థి సత్యసాయికి విదేశీ విద్యాదీవెన కింద రూ.9,65,540 అందించినట్టు చెప్పారు. జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల, సీతంపేటలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, సాలూరు, కురుపాం, భద్రగిరి, సీతంపేటలో సీహెచ్‌సీల అభివృద్ధిని వివరించారు. ఇప్పటివరకు 75 వేల ఇళ్లకు కొళాయి కనెక్షన్లు ఇచ్చామని, 27,142 ఇళ్లు మంజూరు కాగా 12,448 గృహ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద 13,440 మందికి వంద రోజుల పాటు పనిదినాలు కల్పించామన్నారు. ఈ సంవత్సరం వేతన దారులకు రూ.223 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్‌గా రూ.60 కోట్లు చెల్లించామన్నారు. 1,43,800 మంది పింఛనుదారులకు ప్రతినెలా పింఛన్ల కింద రూ.37 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. రూ.1260 కోట్లతో 1008 రహదారుల పనులు జరుగుతున్నాయన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం ఎస్‌కే పాడులో ఏకో టూరిజం ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, సీతంపేటలోని గిరిజన మ్యూజియం, ఆడలి వ్యూ పాయింట్ల వద్ద వద్ద కూడా నిర్మాణాలు కొన సాగుతున్నాయని తెలిపారు. యువత కోసం జిల్లాలో అభిలాష అనే కార్యక్రమం చేపడుతున్నామని, దీని ద్వారా 97 గ్రామ సచివాలయ పరిధిలో సామాజిక గ్రంథాలయాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్, జేసీ గోవిందరావు, ఐటీడీఏ పీవో విష్ణుచరణ్, డీఆర్వో వెంకటరావు, పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.


జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కలెక్టర్, ఎస్పీ

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..

పార్వతీపురం టౌన్: గణతంత్ర వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. శాస్త్రీయ, దేశభక్తి గీతాల నృత్యాలతో విద్యార్థులు సందడి చేశారు. ప్రధానంగా పార్వతీపురం డీవీఎంఎం, కేపీఎం మున్సిపల్ పాఠశాలల విద్యార్థినులు శాస్త్రీయ నృత్యంతో అందరి ప్రశంసలు అందుకున్నారు. జోగింపేట కేజీబీవీ విద్యార్థినులు దేశభక్తి గీతం ఆలపించి.. ప్రతిఒక్కర్నీ ఆలోచింపజేశారు. భామిని కేజీబీవీ విద్యార్థినులు థింసా నృత్యం, జీటీడబ్ల్యూఏహెచ్ఎస్ లంకజోడు పాఠశాల విద్యార్థినులు దేశభక్తి గీతాల నృత్యాలతో అందర్నీ అలరించారు. గణతంత్ర వేడుకలను చూసేందుకు జిల్లాలో పలు పాఠశాలల నుంచి విద్యార్థులు తరలివచ్చారు.


ప్రథమ బహుమతి పొందిన విద్యాశాఖ శకటం


ద్వితీయ స్థానంలో నిలిచిన ఆర్డీవో కార్యాలయ శకటం


తృతీయ స్థానం దక్కించుకున్న డీఆర్‌డీఏ శకటం


గణతంత్ర వేడుకలను తిలకించడానికి వచ్చిన వివిధ పాఠశాలల విద్యార్థులు


హాజరైన జిల్లా అధికారులు, వారి కుటుంబ సభ్యులు


పోలీసుల గౌరవ వందనం

ఈ సారీ అంతేనా?

- కదలని తోటపల్లి ఆధునికీకరణ పనులు
- కుడి, ఎడమ కాలువల నుంచి నీటి విడుదలలో వ్యత్యాసం
- రబీ సాగు, ఆరుతడి పంటలకు ఇబ్బందులు
- అధికారుల తీరుపై రైతుల మండిపాటు
- రానున్న ఖరీఫ్‌కూ అవస్థలు తప్పవని ఆవేదన

(గరుగుబిల్లి)

తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టు పాత రెగ్యులేటర్ పరిధిలోని కాలువల నుంచి సాగు, తాగునీరు విడుదలలో తీవ్ర జాప్యం నెలకొంది. ఆధునికీకరణ సాకుతో రబీ పంటలకు అవసరమైన నీటిని సరఫరా చేయడం లేదు. దీంతో ఆయకట్టుదారులు లబోదిబోమంటున్నారు. కేవలం ఖరీఫ్ సమయంలోనే కుడి, ఎడమ ప్రధాన కాలువల నుంచి సాగునీరు విడుదల చేసే అధికారులు ఆ తర్వాత ఆయకట్టుదారులను పట్టించుకోవడం లేదు. కాగా చెరువులను నింపుకొనేందుకు, తాగునీటి అవసరాల నిమిత్తం ఇటీవల ప్రాజెక్టు పరిధిలో నిర్మించిన కుడి ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా చేశారు. కొద్దిరోజుల కిందట ఉల్లిభద్ర సమీపంలోని కుడి ప్రధాన కాలువ నుంచి 600 క్యూసెక్కుల నీటిని సరఫరా చేశారు. అయితే ఎడమ కాలువ నుంచి భూములకు చుక్కనీరు కూడా అందడం లేదు. దీంతో దాని పరిధిలోని 65 వేల ఎకరాల్లో రబీ వరి, అంతర పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు కుడి కాలువ పరిధిలోని 83 వేల ఎకరాల ఆయకట్టుదారులు తాగునీటి అవసరాల కోసం సరఫరా అవుతున్న నీటిని తప్పనిసరి పరిస్థితుల్లో సాగుకు వినియోగిస్తున్నారు. ఏటా రబీ సమయంలో అధికారులు ఆధుని కీకరణ పేరిట సాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించడంపై అయా ప్రాంత రైతులు మండిపడుతున్నారు.


ఉల్లిభద్ర సమీపంలోని తోటపల్లి కుడి ప్రధాన కాలువ ఇలా..

ఇదీ పరిస్థితి..

తోటపల్లి ప్రాజెక్టులో ప్రస్తుతం 105 మీటర్లకు గాను 103.70 మీటర్ల నీటి నిల్వ సామర్థ్యం ఉంది. పైనుంచి నదిలోకి సుమారు 700 క్యూసెక్కులు రాగా, నదీ ప్రాంతం దిగువకు రోజూ 352 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. మరోవైపు పాత రెగ్యులేటర్ పరిధిలోని కుడి కాలువ నుంచి లీకుల ద్వారా 20 క్యూసెక్కులు, ఎడమ ప్రధాన కాలువ నుంచి 30 క్యూసెక్కులను సరఫరా అవుతోంది. అంతేగాని అధికారులు ఎడమ కాలువ నుంచి అధికారికంగా సాగునీరు సరఫరా చేయడం లేదు. అయితే ప్రాజెక్టు పరిధిలోని కుడి ప్రధాన కాలువకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ఎడమ ప్రధాన కాలువను అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీటి నిల్వలు ఉన్నా ఎందుకు సాగునీటి విడుదలలో జాప్యం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఎడమ కాలువ ఆధునికీకరణ పేరిట సాగు, తాగునీటికి సరఫరాకు ఆటంకం కల్పించడం తగదన్నారు.

ఇంకా ప్రారంభం కాని పనులు

వాస్తవంగా గతేడాది నవంబరులో తోటపల్లి ప్రాజెక్టు నుంచి సాగునీరు నిలుపుదల చేశారు. డిసెంబరు నుంచి పనులు ప్రారంభించాల్సి ఉన్నా నేటికీ ఆ దిశగా చర్యల్లేవు. కాంట్రాక్టర్లకు సకాలంలో చెల్లింపులు చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. మొత్తంగా పాత రెగ్యులేటర్ పరిధిలోని రెండు కాలువల పనులు నిర్వహించకుంటే రానున్న ఖరీఫ్‌కు ఇబ్బందులు తప్పవని రైతులు వాపోతున్నారు.

ఎక్కడికక్కడే గండ్లు

ఎడమ ప్రధాన కాలువ పాత రెగ్యులేటర్ పరిధిలోని కుడి కాలువలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేదు. దీంతో ఎక్కడికక్కడ గండ్లు పడుతున్నాయి. ఏటా ఖరీఫ్, రబీ సమయాల్లో శివారు ప్రాంత భూములకు సాగునీరు అందడం లేదు. దీంతో ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక పలు గ్రామాలకు చెందిన రైతులు అప్పులపాలవుతున్నారు. కాగా ఈ ఏడాది రబీకి సంబంధించి తాగు, సాగునీరు విడుదల చేస్తారన్న ధీమాతో రెండు కాలువల పరిధిలోని రైతులు అవసరమైన విత్తనాలను సన్నద్ధం చేసుకున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రస్తుతం కాలువల నుంచి సుమారు 50 క్యూసెక్కుల నీరు సరఫరా అవుతుంది. తక్కువస్థాయిలో రావడంతో పొలాలకు చేరడం లేదు. గత నాలుగేళ్లుగా రబీలో అధికారులు తమను మోసం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. పనులు నిర్వహించకుంటే రబీ సాగు, ఆరుతడి పంటల నిర్వహణకు నీటిని విడుదల చేయాలని ఎడమ ప్రధాన కాలువ, కుడి కాలువ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పనులు ప్రారంభిస్తాం

తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలోని రెండు కాలువల ఆధునికీకరణ పనులు ప్రారంభిస్తాం. పూర్తిస్థాయిలో ఖరీఫ్‌కు నీరందించే ప్రయత్నాలు చేస్తున్నాం. రబీ పంటలకు సాగునీరు విడుదల చేసే అవకాశం లేదు. కొద్ది రోజుల తర్వాత తాగునీటి అవసరాల నిమిత్తం సరఫరా చేస్తాం.

- దమలపాటి రవికుమార్, డీఈఈ, పాలకొండ


చినకుదమలో ఎడమ ప్రధాన కాలువ పరిస్థితి ఇదీ..




తోటపల్లి ప్రాజెక్టు

రైతన్నల నిరసన

- పార్వతీపురంలో భారీ ర్యాలీ
- కేంద్ర సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు


జిల్లా కేంద్రంలో ర్యాలీ చేస్తున్న రైతులు

పార్వతీపురం టౌన్, జనవరి 26 : కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతులు నిరసన గళమెత్తారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏఎంసీ ప్రాంగణం నుంచి కలెక్టరేట్ వరకు ట్రాక్టర్లు, బైక్‌లతో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకుడు బంటు దాసు.. మాట్లాడుతూ అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్నారు. రుణమాఫీ వర్తింపజేసి, ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, భూ హక్కుల చట్టం 22ను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. లచ్చయ్య పేట షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని, సాగులో ఉన్న కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, బీమా సౌకర్యం కల్పించాలని నినాదాలు చేశారు.

టవర్లు సరే.. సిగ్నల్స్ ఏవీ?

- గిరిజన గ్రామాలకు అందని వాతావరణ సమాచారం

సీతంపేట: ఏజెన్సీ ప్రాంతాలకు ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారం అందించాలనే ఉద్దేశంతో సచివాలయాల ఆవరణలో ఏర్పాటు చేసిన సూచిక టవర్లు దిష్టిబొమ్మల్లా మారాయి. ఏడాది గడుస్తున్నా.. గిరిజనులకు వాటి సేవలు అందడం లేదు. సీతంపేట ఐటీడీఏ పరిధిలోని 20 సచివాలయ ప్రాంగణాల్లో ఏడాది కిందట వాతావరణ సూచిక టవర్లు ఏర్పాటు చేశారు. కేంద్ర సర్కారు నిధులతో భారత వాతావరణ శాఖ ఆధ్వర్యంలో ఈ పనులు చేపట్టారు. వాటి ద్వారా గిరిజన గ్రామాలకు వాతావరణం, వర్షపాతం వివరాలు తెలియజేసి గ్రామస్థులు, రైతులను అప్రమత్తం చేయాల్సి ఉంది. అయితే అనేక గిరిజన గ్రామాలకు నేటికీ నెట్‌వర్క్ సౌకర్యం లేదు. సిగ్నల్స్ లేకపోవడంతో కనీసం సెల్‌ఫోన్లు కూడా పనిచేయని పరిస్థితి. ఈ నేపథ్యంలో మారుమూల గిరిజన గ్రామాలకు వాతావరణ సమాచారం అందడం లేదు. మరోవైపు సూచిక టవర్లు నిరుపయోగంగా మారాయి. ఇదిలా ఉండగా ఐటీడీఏ పరిధిలోని 46 సెల్ టవర్ల నిర్మాణం తూతూమంత్రంగానే సాగుతున్నాయి. వాటి పనులు పూర్తయితేనే వాతావరణ సూచిక టవర్లు వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. తద్వారా గిరిజనులకు పూర్తిస్థాయిలో సమాచారం అందుతుంది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని అయా ప్రాంతవాసులు కోరుతున్నారు.


పెద్దూరు సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వాతావరణ సూచిక టవర్

ఘనంగా గణతంత్ర దినోత్సవం

● వాడవాడలా వేడుకలు.. సాంస్కృతిక కార్యక్రమాలు
● జాతీయ జెండాలను ఆవిష్కరించిన అధికారులు

గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

(ఆంధ్రజ్యోతి బృందం)

విజయనగరం జిల్లాలో..


విజయనగరం: జెండా ఆవిష్కరణలో జేసీ మయూర్ అశోక్


విజయనగరం: ఏఆర్ కార్యాలయంలో ఎస్పీ దీపిక


రేగిడి: దేవుదళ కేజీబీవీలో


వంగర: తహసీల్దార్ కార్యాలయంలో..


సంతకవిటి మండలం సిరిపురంలో..


తెర్లాం: తహసీల్దార్ కార్యాలయం వద్ద ..


ఎస్‌కోట తహసీల్దార్ కార్యాలయంలో..


జామి తహసీల్దార్ కార్యాలయంలో..


గజపతినగరం: కోర్టు ఆవరణలో..


విజయనగరం: ఆర్డీవో కార్యాలయంలో..


దత్తిరాజేరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..


రామభద్రపురం: తహసీల్దార్ కార్యాలయం వద్ద..


బొబ్బిలి కోర్టులో..


రాజాం: పురపాలక సంఘం కార్యాలయంలో..


చీపురుపల్లి: ఎంపీడీవో కార్యాలయం వద్ద అలంకరించిన జాతీయ జెండా


మెరకముడిదాంలో..


రాజాం రూరల్: కోర్టు ఆవరణలో..


కొత్తవలస: కోర్టు ఆవరణలో ..


బాడంగిలో..

ఆకట్టుకున్న ప్రదర్శనలు..

విజయనగరం (ఆంధ్రజ్యోతి)జనవరి 26: గణతంత్ర వేడుకల్లో భాగంగా జామి కేజీబీవీ విద్యార్థినులు 'ఇదే మన భారతం' అంటూ చేసిన నృత్య ప్రదర్శన అలరించింది. ఈ బృందం ప్రథమ బహుమతి పొందింది. విజయనగరం ఫోర్ట్‌సిటీ స్కూల్ విద్యార్థుల ప్రదర్శించిన 'వందేమాతరం' నృత్య ప్రదర్శన ద్వితీయ స్థానం, అంబేడ్కర్ బాలయోగి గురుకులాలు చీపురుపల్లి, కొత్తవలస, నెల్లిమర్ల విద్యార్థులు ప్రదర్శించిన 'ఒక యజ్ఞం సమిధిగా మన జీవనం' నృత్య ప్రదర్శన తృతీయ స్థానం సాధించాయి. డెంకాడ ఏపీ మోడల్‌స్కూల్ విద్యార్థుల 'దిస్ పే మరమత్ లెహర' ప్రదర్శనకు ప్రత్యేక బహుమతి లభించింది. ● అభివృద్ధిని ప్రతిబింబేంచేలా పలు శాఖలు శకటాలు ప్రదర్శించాయి. ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శించిన శకటం ఆకట్టుకుంది. వ్యవసాయ, డీఆర్‌డీఏ, డ్వామా, ఆరోగ్య, ఆర్‌డబ్ల్యూఎస్, గృహనిర్మాణ, ఐసీడీఎస్, అగ్నిమాపక, పంచాయతీరాజ్, పోలీసు, రెవెన్యూ, విద్యా శాఖలు తమ శకటాలను ప్రదర్శించాయి. డీఆర్‌డీఏ శకటానికి ప్రథమ, ఆర్‌డబ్ల్యూఎస్‌కు ద్వితీయ, విద్యాశాఖ శకటానికి తృతీయ బహుమతులు లభించాయి. ● పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ డాగ్స్ వాషూ, రుబీ, లవ్‌లీ, షాజహన్, భరత్, కిశోర్ చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నేరాలను పసిగట్టడమే కాకుండా పెద్దలకు గౌరవందనాలు ఇవ్వడంలో ప్రత్యేక పాత్ర పోషించాయి. ముఖ్యఅతిధులకు సెల్యూట్ చేసి పుష్పగుచ్ఛాలు అందించాయి.



విజయనగరం: జిల్లా పరిషత్ ప్రాంగణంలో..

పార్వతీపురం జిల్లాలో...


కురుపాం:జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



సీతంపేట: ఐటీడీఏలో..


జియ్యమ్మవలస: చినమేరంగి పోలీస్‌స్టేషన్‌లో


గరుగుబిల్లి: డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాలలో


పార్వతీపురం: అంబేడ్కర్, గాంధీ చిత్రపటానికి నివాళులు


భామిని: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్


పార్వతీపురంలో ఎస్పీ ఆధ్వర్యంలో..


జెండా వందనంలో మున్సిపల్ కమిషనర్


పాలకొండ: ఆర్డీవో ఆధ్వర్యంలో..


జెండా ఆవిష్కరిస్తున్న జేసీ గోవిందరావు


పాచిపెంటలో..


గుమ్మలక్ష్మీపురంలో..


వందనం చేస్తున్న పార్వతీపురం ఐటీడీఏ పీవో


సాలూరులో..


కురుపాం కోర్టులో.

అభద్రతలో జగన్


మాట్లాడుతున్న బంగార్రాజు, పతివాడ

పూసపాటిరేగ: అభద్రతలో జగన్మోహన్‌రెడ్డి ఉన్నాడని టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు వ్యక్తం చేశారు. శుక్రవారం చల్లవానితోట గ్రామంలో మాజీ మంత్రి పతివాడ స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ '2021లో నా వెంట్రుక పీకలేరు అని, 2022లో నన్నే నమ్మండి అని, 2023లో మిమ్మల్నే నమ్ముకున్నానని, నేడు హ్యాపీగా దిగిపోతానని అనటం ఆయన అభద్రతకు తార్కాణం' అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే దిగిపోవటానికి ఎంతమాత్రం ఆలోచించనని జగన్‌రెడ్డి అన్న మాటలను గుర్తుకు తెచ్చారు. నాణ్యమైన విద్యలో 2018 నాటికి మన రాష్ట్రం 3వ స్థానంలో ఉంటే నేడు 19వ స్థానానికి పడిపోయిందన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి పతివాడతో పాటు జిల్లా మాజీ లీగల్‌సెల్ అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ఓటమి భయం

బొబ్బిలి: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఓటమి భయంతో చేస్తున్న వ్యాఖ్యలను పరిశీలిస్తే ఎంత హీన స్థితిలో ఉన్నాడో అర్థమవుతోందని బొబ్బిలి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బేబీనాయన అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజాగ్రహం పెల్లుబుకుతోందని గ్రహించిన జగన్ తానే తప్పుకుంటానని ప్రకటించార న్నారు. అలా చెప్పకపోతే ప్రజలే తరిమి కొడతారని ఆయనకు స్పష్టంగా అర్థమైందన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా సింహాచలం

పార్వతీపురంటౌన్: పార్వతీపురం మున్సిపాల్టీ కమిషనర్‌గా పి.సింహాచలం బాధ్యతలు చేపట్టనున్నారు. శుక్రవారం సాయంత్రం పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడును రాజాం మున్సిపాల్టీకి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం మున్సిపల్ కమిషనర్‌గా సింహాచలం బాధ్యతలు చేపట్టనున్నట్లు అధికార వర్గాల భోగట్టా.

విద్యా సామగ్రి పంపిణీ

కొత్తవలస: మండలంలోని కంటకాపల్లి జడ్పీహైస్కూల్‌లో 3 నుంచి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు శారదా కర్మాగార యాజమాన్యం విద్యా సామగ్రిని శుక్రవారం అందచేశారు. 3 వతరగతి విద్యార్థులకు ఎల్ఈడీ స్లేట్స్, 4వ తరగతి నుంచి 8 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కలర్ డ్రాయింగ్ కిట్స్, 9, 10 తరగతి విద్యార్థులకు జెమ్ డిక్షనరీలను అందజేశారు.

టీడీపీలోకి పలువురి చేరిక

రాజాం: నియోజకవర్గం పరిధిలోని వంగర మండలం అరసాడ గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన పలు కుటుంబాలు శ్యాంపురం టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. వీరికి కోండ్రు మురళీమోహన్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కోండ్రు మాట్లాడుతూ నాలుగేళ్ల తొమ్మిది నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఎస్సీల సంక్షేమం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. టీడీపీ దళితులకు అండగా ఉండే ప్రయత్నం చేస్తుంటే వైసీపీ ప్రభుత్వం ఓర్వలేక పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి మోహన్‌రావు, బెజ్జిపురపు రవి తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో బొత్స చంద్రమౌళి, కందిస కళ్యాణి, రాగోలు తేజ, కందిస రాజేష్, దీపక్ దినేష్, సుధీర్, వరుణ్, హరీష్, మహేష్ తదితరులు చేరారు.

మునకలవలస నుంచి మరో 40 కుటుంబాలు

రేగిడి: మండలంలో చేరకల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికి తొమ్మిది పంచాయతీలకు చెందిన నేతలు, వందలాది కుటుంబాలు కోండ్రు ఆధ్వర్యంలో టీడీపీలో చేరగా, తాజాగా శుక్రవారం మునకలవలసకు చెందిన మరో 40 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ మేరకు రాజాం కోండ్రు క్యాంప్ కార్యాలయంలో వీరు పార్టీలో చేరినట్లు మండల టీడీపీ నేత దూబ ధర్మారావు స్థానిక విలేఖర్లుకు తెలిపారు. వారిలో లుకలాపు తవిటినాయుడు, లుకలాపు గురినాయుడు, బెజ్జి రామినాయుడు, అబోతుల దుర్గారావు, రఘుమండలి ఏకాదశి, వంజరాపు పోలినాయుడు, లుకలాపుకు చెందిన పలు కుటుంబాలకు చెందిన యువత, ముఖ్యప్రతినిధులకు కోండ్రు, తన అనుచరులు పచ్చ కండవాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికలతో మునకలవలసలో టీడీపీకి తిరుగులేని అధిక్యత వస్తుందని స్థానిక టీడీపీ నేతలు వెల్లడించారు.


రాజాం: పార్టీలో చేరిన వారితో కోండ్రు, పార్టీ నాయకులు

బాబు పాలనలోనే రాష్ట్ర అభివృద్ధి

రామభద్రపురం, జనవరి 26: రాష్ట్రంలో మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని రొంపల్లి ఎంపీటీసీ, తెలుగుదేశం సీనియర్ నాయకుడు భవిరెడ్డి శంకరరావు తెలిపారు. రొంపల్లి గ్రామంలో శుక్రవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అనుభవం రాష్ట్రానికి ఎంతైనా అవసరమని అన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ స్థాయిని అట్టడుగుకు దిగజార్చే వ్యక్తి జగన్మోహన్‌రెడ్డని ఆరోపించారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ రాష్ట్ర ప్రజలను దోచకున్నారే తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు 4సార్లు పెంచిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేదం అమలు చేస్తామని హామీ ఇచ్చి తుంగలోకి తొక్కారన్నారు. గ్రామాల్లో మద్యం బెల్టు షాపులు విరివిగా ఉన్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోయారు. ఈసారి జరగనున్న ఎన్ని కల్లో వైసీపీ పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపో తుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సాయురోతు రామారావు, పువ్వల సత్యంనాయుడు, కెంగువ సూరి, భవిరెడ్డి చిన్నంనాయుడు, తాడ్డి రామకృష్ణ, ధాత్రాసు గంగరాజు, తాడ్డి రామ్మూర్తి, పువ్వల కూర్మినాయుడులు పాల్గొన్నారు.


రొంపల్లిలో బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

బీసీలకు చేసిన మేలేంటో చెప్పగలవా జగన్?

శృంగవరపుకోట రూరల్: రాష్ట్రంలో ఉన్న బీసీలకు ఏం మేలుచేశావో చెప్పగలవా జగన్ అంటూ విశాఖ బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిన విజయ్‌కుమార్, జిల్లా నాయకులకు జగదీశ్వరరావు, బంగారు రమేష్, డోకుల అచ్చెంనాయుడు తదితరులు ప్రశ్నించారు. శుక్రవారం మండలంలోని ధర్మవరం గ్రామంలో బీసీలకు వెనుదన్నుగా తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఈసైకోరెడ్డి రాష్ట్రంలో మూడుముక్కలాట ఆడుతున్నాడన్నారు. టీడీపీ ప్రభుత్వం బీసీల మేలుకోసం ఎన్నో పథకాలు చేపట్టి అమలుచేస్తే ఈ ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే అన్నీ రద్దుచేసి ఎన్నికల ముందు తాను బీసీలను ఉద్ధరించినట్లు గొప్పలు చెప్పుకోవడం చూసి బీసీలు సిగ్గుపడుతున్నారని, ఇటువంటి వ్యాఖ్యలు మానుకోవాలన్నారు. తన సామాజిక వర్గంకు చెందిన సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి, మిదున్ రెడ్డిలకు రాష్ట్రంలో జిల్లాలు పంచిపెట్టి పెత్తనం వారి చేతుల్లో పెట్టారన్నారు. బీసీలకు చేసిన సామాజిక న్యాయం ఏంటో చెప్పాలన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

పార్వతీపురం టౌన్: బీఆర్ అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అంటూ సీఐటీయూ, పట్టణ పౌర సంక్షేమ సంఘం, ఐద్వా నాయకులు ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం స్థానిక వేమకోటివారి వీధిలో ఆయన విగ్రహం ముందు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ● **సాలూరు:** రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారిని ఎదురించాలని ఎస్ఎఫ్ఐ, సీఐటీయూ నాయకులు ఎం.శ్రీనివాస్, ఎస్.వై.నాయుడు అన్నారు. స్థానిక బంగారమ్మపేటలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ● **పాలకొండ:** భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావాల రమణారావు పేర్కొన్నారు. పట్టణంలోని ఏలాం జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. విజయనగరం దాసన్నపేట: బహుజన్ సమాజ్‌వాద్ పార్టీ ఆ ధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించారు.


విజయనగరంలో.. | పాలకొండలో.. | పార్వతీపురంలో.. | సాలూరులో..

ఎక్సైజ్ శాఖలో బదిలీలు

విశాఖపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మూడేళ్లకు పైబడి ఒకే జిల్లాలో పని చేస్తున్న ఎక్సైజ్ శాఖ ఇన్‌స్పెక్టర్లను శుక్రవారం బదిలీ చేశారు. విశాఖపట్నం జోన్ (ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు) పరిధిలో 14 మందికి బదిలీలు అయ్యాయి. విశాఖ డిపో-2 పరిధిలో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఐఏ బేగమ్‌ను నెల్లిమర్ల డిపో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. అనకాపల్లి డిపోలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎస్.శ్రీనివా సరావును శ్రీకాకుళం డిస్టిలరీ వింగ్‌కు బదిలీ చేశారు. డిపో-2 పరిధిలోని జెర్రిపో తులపాలెంలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న పి.మురళీధర్‌ను పార్వతీపురం మన్యం జిల్లాకు రిటైల్ మానిటరింగ్ అధికారిగా, అనకాపల్లి జిల్లాలో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎం.ఇందుమతిని ఎచ్చెర్ల రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా, విశాఖపట్నం డిపో-1 పరిధిలోని వెల్లంకిలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీని వాస్‌ను విజయనగరం జిల్లా నెల్లిమర్ల ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా, నెల్లిమర్ల రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.శ్రీనివాసరావును విశాఖపట్నం-2 డిపో ఎక్సైజ్ సేల్స్ సూపర్‌వైజింగ్ ఆఫీసర్‌గా, పార్వతీపురం మన్యం జిల్లా ఆఫీస్‌లో పనిచేస్తున్న సీహెచ్ చక్రవర్తిని విశాఖపట్నం రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా, శ్రీకాకుళంలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కె.సూర్యకుమారిని అనకాపల్లి రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్ పనిచేస్తున్న ఎస్‌వీ రమణమూర్తిని విశాఖపట్నం డిస్టిలరీ వింగ్‌కు, విజిలెన్స్ వింగ్‌లో పనిచేస్తున్న కేవైఎన్‌బీఆర్ కుమార్‌ను విశాఖపట్నం, విజయనగరం డిస్టిలరీ వింగ్‌కు, సంకిలి షుగర్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న పిన్నింటి శ్రీనివాసరావును విశాఖపట్నం-1 డిపో పరిధిలో రిటైల్ మానిటరింగ్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. కోటపాడులోని పీఎంకే డిస్టిలరీస్‌లో పనిచేస్తున్న డి.శేషుకుమారిని అనకాపల్లి డిపోకు, ఇచ్ఛాపురం సమీపాన పురుషోత్తపురం చెక్ పోస్టులో పనిచేస్తున్న కె.లక్ష్మిని ఎచ్చెర్ల డిపోకు, చిత్తూరు జిల్లా ఎంవీ డిస్టిలరీస్‌లో పనిచేస్తున్న కె.సునీతను శ్రీకాకుళం, విజయనగరం జిల్లా డిస్టిలరీ వింగ్‌కు బదిలీ చేశారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

● గణతంత్ర దినోత్సవం సందర్భంగా అధికారులకు ప్రశంసా పత్రాలు

పార్వతీపురం పట్నాయక్: జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖలకు చెందిన అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ నిశాంత్‌కుమార్ ప్రశంసా పత్రాలను అందించారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సుమారు 360మందికి ప్రశంసా పత్రాలు అందించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్, జేసీ గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.



జి.ప్రసూన, డీఎఫ్‌వో, పార్వతీపురం | కె.హేమలత, ఆర్డీవో, పార్వతీపురం | కె.రాబర్ట్‌పాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి | కె.సత్యనారాయణరెడ్డి, డీఎంఐవో | ఎం.దేవులనాయక్, సివిల్ సప్లయ్ డీఎం | ఆర్.శివ ప్రసాద్, డీఎస్‌వో | కె.రామచంద్రరావు, పీడీ, డ్వామా | పి.కిరణ్‌కుమార్, పీడీ, డీఆర్‌డీఏ | వై.సత్యంనాయుడు ఏపీడీ, వెలుగు | బి.జగన్నాథరావు, డీఎంహెచ్‌వో



కలెక్టర్, ఎస్పీ, జేసీ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న పాలకొండ డీఎల్‌పీవో గోపాలకృష్ణ



బి.వాగ్దేవి, డీసీహెచ్ఎస్, పార్వతీపురం | టి.జగన్మోహన్‌రావు, జిల్లా మలేరియా అధికారి | కృష్ణాజీ, ఎస్ఈ, పీఆర్ ఇంజినీరింగ్ అధికారి | బి.సత్యనారాయణ డీపీవో | ఎన్.ప్రేమ్‌కుమార్, డీఈవో | యు.సాయికుమార్, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి | సి.మల్లికార్జున రెడ్డి, డీటీవో | కె.కాంతీశ్వరరావు, ఈఈ, టీబ్యూ | ఉమా మహేశ్వరరావు, ఏవో, కలెక్టరేట్ | జి.శ్రీరామమూర్తి, సూపరింటెండెంట్, కలెక్టరేట్ | కె.చంద్రమౌళి, డీటీ, కలెక్టరేట్ | ఎ.ఉమా మహేశ్వరరావు, కలెక్టర్ సీసీ



బాలమురళి, తహసీల్దార్, సాలూరు | టి.రమేష్, సబ్ రిజిస్ట్రార్, పార్వతీపురం | రామారావు, జేసీ సీసీ | ఆర్.వెంకట మహేష్, సీవో, ఎలక్షన్‌సెల్ | నాగలక్ష్మి, ఏపీవో, పార్వతీపురం | సీహెచ్ రవి, ఛీప్ మేనేజర్, సెంట్రల్ బ్యాంక్ | ఎం.రత్నకుమార్, డీఈఈ, పార్వతీపురం | వి.కిరణ్, ఏపీవో, సమగ్ర శిక్ష, పార్వతీపురం | శ్రీనివాసరావు, ఏఈ, తోటపల్లి ప్రాజెక్ట్ | డాక్టర్ వినోద్, ప్రోగ్రాం ఆఫీసర్ | రాము, అంబులెన్స్ డ్రైవర్ | అప్పలరాజు, ప్రిన్సిపాల్, కొటికపెంట, ఈఎంఆర్ఎస్



జి.రాజు, సీసీ, ఐటీడీఏ | తిరుపతిరావు, ఏఈ, ఐటీడీఏ | కె.మణిభూషన్ రావు, పీహెచ్‌వో, ఐటీడీఏ | మహమ్మద్ జావీద్, ఎంపీడీవో, పార్వతీపురం | కృష్ణమూర్తి, హెచ్‌సీ, పార్వతీపురం టౌన్ | కిషోర్, ట్రాఫిక్ కానిస్టేబుల్, పార్వతీపురం | కె.రవికుమార్, పాలకొండ, చిన్నపిల్లల వైద్యుడు | ఉదయ్‌కుమార్, కానిస్టేబుల్, పార్వతీపురం | రాంబాబు, జిల్లా మేనేజర్, ఆరోగ్యశ్రీ | సత్యనారాయణ, జేఏ, ఐటీడీఏ | రామప్పలనాయుడు, కమిషనర్, పార్వతీపురం

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

- ఐటీడీఏలో గణతంత్ర వేడుకలు
- ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి/బెలగాం: గిరిజన ప్రాంతాల అభివృదికి పెద్దపీట వేస్తున్నట్టు ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్ అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా పోలీస్ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ప్రతి గిరిజనుడికి వైద్య సేవలు వంద శాతం అందించాలనే లక్ష్యంతో ట్రైబుల్ సెల్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. గర్భిణుల కోసం మెటర్నల్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఐటీడీఏ పరిధిలో వివిధ శాఖల ద్వారా ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి పీవో ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్య క్రమంలో ఏపీవో మురళీధర్, ఏఏయే ప్రసాద్, ఏవో నాగభూషణ, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో శివకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలల గిరిజన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి.



పీవో విష్ణుచరణ్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఏపీవో మురళీధర్



నాగభూషణరావు ,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ | సుబ్బరాజు వ్యవసాయశాఖ సబ్ అసిస్టెంట్ | వినోద్‌కుమార్, ఐటీడీఏ హెల్త్ కోఆర్డినేటర్ | శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ అధికారి | లత, మేనేజర్ ఐటీడీఏ | గౌరీశంకర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ | ఎంఎన్ రాణి, ఐటీడీఏ పీడీ



పీవో కల్పనాకుమారి చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న జీసీసీ మేనేజర్ దాసరి కృష్ణ

సీతంపేట: ఐటీడీఏలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పీవో కల్పనాకుమారి జెండా ఎగురవేశారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న వివిధ శాఖలకు చెందిన 92 మందికి తమ సేవలకు గుర్తింపుగా ప్రశంస పాత్రాలను అందించారు. ఏపీవో రోసిరెడ్డి, డీడీ అన్నదొర, ట్రైబుల్ వెల్ఫేర్ ఈఈ సింహాచలం, ప్రాజెక్టు వ్యవసా యాధికారి హరికృష్ణ, ఉద్యానవనాల అధికారి గణేష్, సీడీపీవో రంగలక్ష్మి, తహసీల్దార్ నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



శారద, రికార్డు అసిస్టెంట్ | దొర, జూనియర్ అసిస్టెంట్ | శైలజ, ఎఫ్ఎన్‌వో

సారా స్థావరాలపై దాడులు

సీతంపేట: మండ సచివాలయం పరిధిలో సారా తయారవుతుందనే సమాచారంతో స్పెషల్ బ్రాంచి పోలీసులు శుక్రవారం బుడగరాయి సమీపంలో తనిఖీలు నిర్వహించారు. సారా తయారీకి అవసరమైన బెల్లం ఊటలను 200 లీటర్లు ధ్వంసం చేయగా, రవాణకు సిద్ధంగా ఉంచిన మరో 20 లీటర్లను కూడా ధ్వంసం చేశామన్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ దాడుల్లో స్పెషల్ బ్రాంచి హెడ్ కానిస్టేబుల్ సింహాచలం, స్టేషన్ రైటర్ త్రినాథరావు, వైకుంఠరావు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా చర్యలు

గరుగుబిల్లి: పేదలకు మంజూరు చేసిన నివాస స్థలాల్లో వారికి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తహసీల్దార్ జీవీ జనార్దన్ సూచించారు. శుక్రవారం రావుపల్లిలోని లేఅవుట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారులకు కేటాయించిన ప్రాంతాల్లో నిర్మాణాలు జరగాలన్నారు. ఈ పరిశీలనలో వీఆర్వో టి.శ్రీనివాసరావు, సర్పంచ్ బి.మహేశ్వరరావు పాల్గొన్నారు.

గవర్నర్‌తో తేనేటి విందుకు కరిష్మా

కొమరాడ: స్థానిక జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత చదువులు చదువుతున్న బోటు కరిష్మాకు శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఏర్పాటు చేసిన తేనేటి విందుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కరిష్మా ఎంపిక పట్ల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.



గవర్నర్ అబ్దుల్ నజర్‌తో కరిష్మా

వివాదాలు వద్దు

భామిని: రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీల నాయకులు వివాదాలకు తావు ఇవ్వవద్దని బత్తిలి ఎస్ఐ సి.హెచ్. ప్రసాద్ సూచించారు. శు క్రవారం భామినిలో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎటువంటి సమస్యలున్నా తెలియ జేయాలని కోరారు. ప్రతి ఒక్కరు సహకరించి ఎన్నికలు సజావుగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆదివాసీ అభ్యర్థులను నిలబెడతాం

గుమ్మలక్ష్మీపురం: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న అన్ని ఎస్టీ నియోజకవర్గాల్లో భారత ఆదివాసీ పార్టీ తరపున గిరిజన అభ్యర్థులను నిలబెడతామని గిరిజన సంఘ నాయకులు తెలిపారు. శుక్రవారం గుమ్మలక్ష్మీపురం సమీపంలో ఉన్న రబ్బరు తోటలో ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు సమావేశమై చర్చించారు. గిరిజన అభ్యర్థులు గెలిస్తే వారి జీవితాలు మారుతాయన్నారు. అందుకే పోటీగా నిలబెడుతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ తెగలను చిన్నచూపు చూస్తున్నాయన్నారు. ఆదివాసీ సంక్షేమ సంఘ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, ఆరిక ధర్మారావు, పత్తిక లక్షుమయ్య, కురుపాం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి, వెంపటావు భారతి, పత్తిక మోహన్, నీలకంఠేశ్వరరావు, మంజువాణి, కళావతి పాల్గొన్నారు.

రహదారులతోనే అభివృద్ధి సాధ్యం

పాచిపెంట: రహదారుల నిర్మాణాలతోనే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర తెలిపారు. శుక్ర వారం మండలంలో వివిధ శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆర్‌సీపీఎల్, డబ్ల్యూఈపి నిధులు రూ.4.03 కోట్లతో ఆలూరు నుంచి గాదిలమడ మీదుగా మోదుగ వరకు ఐదు కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి, మోదుగ వెళ్లే మార్గంలో దారగెడ్డపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నీలయమ్మవలస నుంచి గుమ్మిడిగుడ్డి వరకు ప్రధానమంత్రి సడక్ యోజన కింద రూ.3.76 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డును ప్రారంభించారు.

ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలి



సీతంపేట: 'బాబు ష్యూరిటీ' నిర్వహిస్తున్న జయకృష్ణ, సాలూరు: మాట్లాడుతున్న సంధ్యారాణి, కురుపాం: టీడీపీలో చేరికలు

సీతంపేట: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రావాలని టీడీపీ పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం బంబడుగూడ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సవర తోట ముఖలింగం, యూనిట్ ఇన్‌చార్జి గేదెల కాంతారావు, నిమ్మక కృష్ణ, మండంగి కుమార్, సవర నాగేశ్వరరావు, సవర బాలు, సవర భోగేష్, సవర సిమ్మయ్య, సవర తోటయ్య రాజు పాల్గొన్నారు.

తరిమి కొడతారనే భయంతోనే..

సాలూరు: ప్రజలు తరిమి కొడతారనే భయంతోనే జగన్మోహన్ రెడ్డి తప్పు ఒప్పుకుని పదవి నుంచి దిగిపోతాను అంటున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. తన నివాసంలో శుక్రవారం ఆమె స్థానిక విలేకర్లతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ "2021లో నా వెంట్రుక కూడా పీకలేరు అన్నావ్, 2022లో నన్నే నమ్మండి అన్నావ్, 2023 మిమ్మల్నే నమ్ముకున్నాను అన్నావ్, ఇప్పుడు 2024లో హ్యాపీగా దిగిపోతాను అంటున్నావ్" అని విమర్శించారు. ఆమెతో పాటు టీడీపీ కౌన్సిలర్లు వైదేహి, సీతమ్మ, మాజీ కౌన్సిలర్ శోభారాణి, అప్పయ్యమ్మ, రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి నీచకవలస గ్రామస్థులు

కురుపాం: జియ్యమ్మవలస మండలం నీచకవలస గ్రామానికి చెందిన సుమారు 15 కుటుంబాలు టీడీపీ నాయకుడు, మాజీ ఎంపీ వైరిచర్ల ప్రదీప్ చంద్రదేవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కురుపాంలో వైసీపీని వీడి... టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ గెలుపునకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాన గోవిందరావు, ఎ.పాపారావు, నీచకవలస గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గరుగుబిల్లి: తోటపల్లి ప్రాజెక్టులో ముంపునకు గురైన నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వైరిచర్ల వీరేష్‌చంద్రదేవ్ అన్నారు. శుక్రవారం గిజబ నిర్వాసిత ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, మాజీ సర్పంచ్ కృష్ణంనాయుడు, మండల కుర్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో టీడీపీ నాయకుల పేర్ల తొలగింపు

భామిని: మనసర గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు భూపతి ఆనందరావు నూతన ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. తమ పేరు తొలగిస్తే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. శుక్రవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో ఆనందరావు పేరు లేకపోవడాన్ని గుర్తించారు. కార్యక్ర మంలో క్లస్టర్ ఇన్‌చార్జి ఆనందరావు, మనోజ్ పాల్గొన్నారు.

అప్పుల ఊబిలో వైసీపీ ప్రభుత్వం

గుమ్మలక్ష్మీపురం: ఇప్పటివరకు దాదాపు రూ.పది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిన వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇవ్వని పరిస్థితిలో ఉందని టీడీపీ కురుపాం నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి పేర్కొన్నారు. విలేకరులతో శుక్రవారం ఆమె మాట్లాడారు. 2018 నాటికి నాణ్యమైన విద్య ఉండేదని... ఇప్పుడు విద్యా ప్రమాణాలలో 19వ స్థానానికి దిగజారిందన్నారు.

పార్టీ నిబంధనలు పాటించాలి

మక్కువ: టీడీపీ నియమ నిబంధనలను ప్రతీ కార్యకర్త పాటించాలని పార్టీ మండల అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ అన్నారు. మక్కువలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండల కమిటీలు లేకుండా పార్టీ కండువాలు, జెండాలు పట్టుకుని గ్రామాల్లో టీడీపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు మావుడి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి బి.గౌరీశంకర్, డాక్టర్ పి మల్లేశ్వరరావు, చింతల తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పార్టీ నాయకురాలు ఎం.తేజోవతి అన్నారు. మండలంలోని మార్కొండపుట్టి, కోన గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు పెంట తిరుపతిరావు, నాయకులు తీళ్ల పోలినాయుడు, చొక్కాపు బుచ్చినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

PALAKONDA NAGAR PANCHAYAT
E-PROCUREMENT TENDER NOTICE
("Purpose for High impact works (HIWs) Gadapa Gadapaku Mana Prabhutvam" and 15th Finance commission grants 2022-2023")
Roc.No.25/2024/E1/GGMP (High Impact works) / 15th fc works 2022-2023 date: 26-01-2024 www.apeprocurement.gov.in

IFB NO / Nit No :	01/2024/E1-PNP/Dt.24-01-2024 To 43/2024/E1-PNP/Dt.24-01-2024	
Bid Document Downloading Start Date	: 27/01/2024	Time:10:30 AM
Bid Document Downloading End Date	: 02/02/2024	Time:05:00 PM
Last Date & Time for Receipt of Bids	: 02/02/2024	Time: 05:30 PM
Bid Opening Date	: 02/02/2024	Time:05:31 PM
Contact Details	Cell No. 9849944722, 9032439484	

palakondanp1@gmail.com, palakondanp@gmail.com, www.apeprocurement.gov.in
MUNICIPAL COMMISSIONER
PALAKONDA NAGAR PANCHAYAT

ఒడిశా

ఘనంగా గణతంత్ర వేడుకలు

రాయగడ: స్థానిక జీసీడీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవా రం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలె క్టర్ స్వధాదేవి సింగ్ పతాకావిష్కరణ చేసి.. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటం, ఆత్మ బలిదానంతో మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వివిధ పోటీలలో గెలు పొందిన విజేతలకు ముఖ్యఅతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎస్పీ వివేకానంద శర్మ, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ స్వదాదేవి సింగ్, ఎస్పీ శర్మ

జానపద కళల వర్క్‌షాప్

రాయగడ: కళ్యాణ సింగుపూర్ సమితి స్థాయి జానపద కళాకారుల వర్క్ షాప్ నిర్వహిం చారు. ఈ వర్క్ షాప్‌లో ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను కళారూపాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మధుబాబు పింఛను పథకం, మమత, ఒడిశా మోడల్ స్కూల్, బిజూ ఆరోగ్య సంక్షేమ పథకం వంటి 15 పథకాల అమలుపై కళాకారులు నృత్య గాన, నాటిక ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తారు. కార్యక్రమంలో కళ్యాణసింగుపూర్ సమితి, రాయగడ జిల్లా ఆర్ట్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రసతి కుమార్ ప్రస్కా, గగన బిహారి స్వయి తదితరులు పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌లో పాల్గొన్న కళాకారులు